క్లుప్తంగా

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం అందకపోవడం బాధాకరం

యాదగిరిగుట్ట రూరల్ : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు దాతలకు ఆహ్వానం అందించకపోవడం బాధాకరమని బీఆర్ఎస్ నాయకుడు, శ్రీలోగిల్లు సంస్థ డైరెక్టర్ వంటేరు సురేష్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆలయానికి తమవంతు సాయంగా స్వర్ణరథాన్ని విరాళంగా అందజేశానని, దాతలను ఆలయ అధికారులు బ్రహ్మోత్సవాలకు పిలవకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ఆలయ అధికారులు తమ తీరును మార్చుకోవాలన్నారు.

ఆలేరులో ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న వీరేశం

ఆలేరురూరల్ : స్థానిక రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలని అఖిలపక్షం నాయకులు కోరారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం మాట్లాడారు. సమయానికి సరైన రైళ్లు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మచిలీపట్నం, పద్మావతి, ఎక్స్‌ప్రెస్ రైళ్లకు గతంలో హాల్టింగ్ ఇవ్వాలని అనేక మార్లు రైల్వేబోర్డు అధికారులకు వినతిపత్రాలు అందజేశామన్నారు. సమావేశంలో కో కన్వీనర్ రాచకొండ జనార్దన్, చెక్క వెంకటేష్, మొరిగాడి శేఖర్, ఎండీ సలీం, సహదేవ్, అడవయ్య, ఉప్పలయ్య, సత్యం ఉన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా సురేష్‌రెడ్డి



చీరిక సురేష్‌రెడ్డి

భువనగిరి రూరల్ : మండలంలోని గౌస్‌నగర్ గ్రామానికి చెందిన చీరిక సురేష్‌రెడ్డి బీజేపీ మండల అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. సురేష్‌రెడ్డి మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

బొమ్మలరామారం అధ్యక్షుడిగా రవీందర్‌రెడ్డి

బొమ్మలరామారం : మండలంలోని ప్యారారం గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ చిమ్ముల రవీందర్‌రెడ్డి బీజేపీ మండల అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ ఆయనకు నియామకపత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన వారికి రవీందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ కవిత

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో రూ.2.5లక్షలతో చేపట్టనున్న రోడ్డు మరమ్మతు పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహారెడ్డి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, వార్డు కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్‌చక్రవర్తి, 12వ వార్డు కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి, కోఆప్షన్ సభ్యులు షాహిన్ సుల్తానా మజీద్ పాల్గొన్నారు.

బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ



శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ నిర్మల

భువనగిరి రూరల్ : సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి అన్నారు. మంగళవారం మండలంలోని బస్వాపురం గ్రామంలో ఆమె బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ పూర్తికాగా కమ్యూనిటీ హాల్ ప్రహరీని ప్రారంభించారు. కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు రాసాల బాల్‌రాజుయాదవ్, పెద్దగొల్ల ఎర్ర బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ



పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

చౌటుప్పల్ : మండలంలోని జైకేసారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు మంగళవారం బీఆర్ఎస్‌వీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్లు పంపిణీ చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో కార్యక్రమంలో దొడ్డి గణేష్, గంగదేవి శివ, దొడ్డి యాదగిరి, గంగదేవి బాలకృష్ణ, కొర్పూరి నరేష్, కంచర్ల యాదగిరి, క్లైం నవీన్, దొడ్డి శివ, ఆడెపు వినయ్, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

గుండాల : పేదప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం మండలంలోని బండకొత్తపల్లి, వస్తాకొండూర్, పెద్దపడిశాల, తుర్కలశాపురం, అంబాల, నూనెగూడెం, మరిపడిగ, సీతారాంపురం, వెల్మజాల గ్రామాల్లో నిర్మించనున్న సీసీరోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడిన 90రోజుల్లోనే ఆరు గ్యారంటీల్లో భాగంగా 5గ్యారంటీలను అమలు చేశామన్నారు. వేసవిలో తాగు నీటి సమస్యను అధిగమించేందుకు నియోజకవర్గానికి రూ.1.84కోట్ల నిధులు మంజూరయ్యాయని, అందులో గుండాల మండలానికి రూ.25లక్షలు కేటాయించినట్లు తెలిపారు. నియోజకవర్గానికి ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో రూ.12 కోట్లు మంజూరు కాగా ప్రతి మండలానికి రూ.1.50కోట్ల నిధులు కేటాయించి సీసీరోడ్లు వేస్తున్నట్లు వెల్లడించారు. పంట పొలాలు ఎండిపోతున్న క్రమంలో నవాబుపేట రిజర్వాయర్‌తో బుధవారం నుంచి గోదావరి జలాలు అందించి పంటలను కాపాడుకుంటామన్నారు. నియోజకవర్గానికి స్పెషల్ డెవలప్‌మెంట్ నిధులు రూ.10కోట్లు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, వైస్‌ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ నరేష్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరిగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు ఎ.రాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ఎండీ.షర్ఫోద్దిన్, తహసీల్దార్ జలకుమారి, ఎంపీడీఓ కె.దేవిక, ఏఈలు దామోదర్, అనూష, పరమేశ్వర్, కృష్ణారెడ్డి, నారాయణ, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

మండలానికి గోదావరి జలాలు అందించి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని కోరుతూ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి మంగళవారం వినతిపత్రం అందజేశారు. గోదావరి జలాలను తక్షణమే అందించి చెరువులు, కుంటలు నింపాలని కోరారు. ఆయన వెంట సోమన్న తదితరులున్నారు.

మండలంలోని బండకొత్తపల్లి గ్రామంలో 40సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఎస్సీలకు ఇచ్చిన భూములను బీఆర్ఎస్ నాయకులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఎమ్మార్పీఎస్ నాయకులు గోపాల్‌దాస్ యాదగిరి వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన గోపాల్‌దాస్ వెంకటయ్య, మాజీ సర్పంచ్ భర్త అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వినతిలో కోరారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ చంద్రారెడ్డి

బొమ్మలరామారం : పాడి పరిశ్రమ, పెరటి కోళ్ల పెంపకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్లు చంద్రారెడ్డి, సునీత అన్నారు. మంగళవారం మండలంలోని మల్యాల రైతువేదికలో గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమంలో భాగంగా అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పెరటికోళ్ల పెంపకం, పాడి పశువుల పోషణ, సీజనల్ వ్యాధులు, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యాదగిరిగుట్ట వ్యవసాయ సంచాలకులు పద్మావతి, మండల వ్యవసాయ అధికారి పద్మ, ఏఈఓలు వెంకటేష్, రాజశేఖర్, వరలక్ష్మి, మౌనిక, ఆత్మ కావ్య, మండలంలోని ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ఐద్వా ఆవిర్భావ దినోత్సవం



ఐద్వా సంఘం జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

భువనగిరిటౌన్ : పట్టణంలో అఖిల భారత ప్రజాతంత్రం మహిళా సంఘం (ఐద్వా) 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, స్త్రీవిముక్తి లక్ష్యంతో సంఘం ముందుకు సాగుతుందన్నారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 12నుంచి 19వరకు సభ్యత్వ క్యాంపెయిన్ నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, ఐద్వా నాయకురాలు బండారు యాదమ్మ, బి.భావన, బి.రమ్య, కె.లక్ష్మి, కె.అనిత, బి.లక్ష్మి, ఎండీ.షభానా తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



రాఘవాపురంలో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

బీబీనగర్ : కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధితో పాటు గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బీబీనగర్, గూడూరు, వెంకిర్యాల, రాఘవాపురం, చిన్నరావులపల్లి, జంపల్లి, జియాపల్లి, బ్రహ్మణపల్లి గ్రాయాల్లో ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.1కోటి 33లక్షలచే నిర్మించనున్న సీసీరోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో స్వేచ్ఛాయుతంగా పాలన కొనసాగుతుందని, పదేళ్లలో పెత్తందారుల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పేద ప్రజలకు మరింత మేలు జరిగేలా సంక్షేమ పథకాలు అమల్లోకి వస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, ఏంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, పీఆర్ ఏఈ నర్సింహారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు శ్యామ్‌గౌడ్, మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాలకృష్ణ, ఎంపీటీసీలు నరేంధర్‌రెడ్డి, రామాంజనేయులు, వసంత, సత్యమణి, అండాలు, మాజీ జెడ్పీటీసీ బస్వయ్య, మాజీ సర్పంచ్‌లు బాల్‌రెడ్డి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

భువనగిరి రూరల్ : మండలంలోని హన్మాపురం గ్రామానికి చెందిన అన్నగంటి సత్తయ్య అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో మంగళవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి బాధితుడి కుటుంబానికి రూ.2లక్షల 50వేల ఎల్‌ఓసీ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటేశ్‌యాదవ్, మోర లింగారెడ్డి, రంగ సందీప్‌గౌడ్, సంతోష్ తదితరులు ఉన్నారు.

ఎండిన వరిపంటకు పరిహారం అందజేయాలి



ఆత్మకూరు(ఎం) : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



భూదాన్‌పోచంపల్లి : దోతిగూడెంలో ఎండిన వరిపంటను పరిశీలిస్తున్న నాయకులు

ఆత్మకూరు(ఎం) : మండలంలో ఎండిపోయిన వరిపంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం కోరారు. ఈ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రచ్చ గోవర్ధన్, బాషబోయిన రాములు, తుమ్మల సత్యనారాయణరెడ్డి, నరసింహ, మత్స్యగిరి, యాదిరెడ్డి, మల్లమ్మ పాల్గొన్నారు.

రాజాపేట : వర్షాభావ పరిస్థితులతో ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మంగ నర్సింహులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పోశెట్టి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్, నాయకులు శ్రీనివాస్, రామచందర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : భూగర్భజలాలు అడుగంటి ఎండిపోయిన వరిపంటలను అధికారులు పరిశీలించి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జెల్లెల పెంటయ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్, వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, బల్గూరి అంజయ్య, గాదె నరేందర్, కల్లూరి నాగేష్, హన్మంత్, బాలరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వం ఎండిన వరిపంటలకు ఎకరాకు రూ.30వేల పరిహారం ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. మంగళవారం మండలంలోని దోతిగూడెం, అంతమ్మగూడెం గ్రామాల పరిధిలో ఎండిపోయిన వరిపంటలను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, సీనియర్ నాయకులు గూడురు అంజిరెడ్డి, కోట రాంచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, బుచ్చిరెడ్డి, ముద్దం సత్తయ్య, రైతులు గుర్రం రాంచంద్రారెడ్డి, సత్తయ్య, లింగస్వామి, రాజు, ముద్దం మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

బాండ్ల వివరాలు బహిర్గతం చేయాలని ఆందోళన



యాదగిరిగుట్ట : ఎస్‌బీఐ ఎదుట ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

మోత్కూరు : సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎస్‌బీఐ ఎన్నికల బాండ్ల వివరాలు బహిర్గతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ఎస్‌బీఐ బ్రాంచ్ ఎదుట నిరసన తెలిపి బ్యాంక్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. ఎన్నికల వ్యవస్థను, రాజ్యాంగ విలువలను దిగజార్చే రీతిలో మోదీ ప్రభుత్వం దేశంలోని కార్పొరేట్ సంస్థల యజమానుల నుంచి లక్షల కోట్ల ప్రజాధనాన్ని బాండ్ల ద్వారా ప్రతియేటా తీసుకుంటూ వారి రుణాలను ప్రభుత్వం మాఫీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, గుండు లక్ష్మి, కొంపల్లి గంగయ్య, రాములు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ చైర్మన్‌ను వెంటనే అరెస్టు చేయాలి

యాదగిరిగుట్ట : ఎలక్టోరల్ బాండ్లపై సుప్రీంకోర్టు తీర్పును దిక్కరించిన ఎస్‌బీఐ చైర్మన్‌ను వెంటనే అరెస్టు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మంగ నర్సింహులు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంక్ ఎదుట ప్లకార్డులతో ఆ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం ఎస్‌బీఐ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్‌రెడ్డి, నాయకులు బండ్రెడ్డి ఈశ్వర్‌రెడ్డి, జోగు శ్రీనివాస్, నూకల అరుణ, పీఎస్ లింగం, దుడుక నాగమణి తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యా విధానంపై సంతకాల సేకరణ



విద్యార్థులతో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతికుమార్

మోత్కూరు : అణగారిన వర్గాలకు విద్యను దూరం చేసే నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతికుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సెయింట్ ఆన్స్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన సంతకాల సేకరణలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా తీసుకొచ్చిన జాతీయ విద్యా విధానం 2020ని సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు తిరస్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు మచ్చ వినయ్, కందుకూరి దినేష్, సీహెచ్ చరణ్, విద్యార్థులు పల్లవి, స్వాతి, ఉమా, రవళి, సంధ్య, మణికంఠ, సూర్య, కళ్యాణ్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



రాజాపేట : వేడుకలో పాల్గొన్న విద్యార్థులు



చౌటుప్పల్ : ఉపాధ్యాయులతో విద్యార్థులు

రాజాపేట : మండలంలోని రఘునాథపురం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యాబోధన చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పి.మాధవరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులగా మారి పాఠాలు బోధించారు. అధికారులు, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంబటి గోపి, దుర్గాబాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ జ్యోతి

ఆత్మకూరు(ఎం) : ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గ్రామాల్లో చేపట్టనున్న ఫ్యామిలీ సర్వేపై మండల కేంద్రంలో మంగళవారం అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ మోత్కూరు ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ సీహెచ్ జ్యోతి పాల్గొని మాట్లాడారు. మార్చిలోపు సర్వే పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శ్రీవాణి, ధనమ్మ, లక్ష్మికళ, మంగమ్మ, జానకి, యశోద, స్వప్న, అండాలు పాల్గొన్నారు.

క్రీడలతో క్రమశిక్షణ పెరుగుతుంది

మోత్కూరు : క్రీడలతో క్రమశిక్షణ, పట్టుదల, కార్యదక్షత పెరుగుతుందని పట్టణానికి చెందిన ఎన్ఆర్ఐ పోచం నారాయణ అన్నారు. పట్టణంలోని నియో స్పోర్ట్స్ క్లబ్‌లో నారాయణ స్వచ్ఛందంగా నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ (డబుల్స్), క్రికెట్ పోటీల్లో విజేతలకు మంగళవారం బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. మోత్కూరు ప్రాంతంలో ఉన్న యువతకు, విద్యార్థులకు క్రీడలు, వ్యాయామం పట్ల అవగాహన పెంపొందించాలన్న లక్ష్యంతోనే తాను స్వచ్ఛందంగా నియో స్పోర్ట్స్ క్లబ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో అగ్నిమాపక స్టేషన్ ఎస్ఐ సాయిదీపక్, నియో స్పోర్ట్స్ క్లబ్ కమిటీ సభ్యులు బాదె లక్ష్మణ్‌వర్మ, వాసం వాసు, బద్దం నాగార్జున్‌రెడ్డి, పురుగుల శ్రీను, నరేందర్‌రెడ్డి, శివ, కూరెళ్ల ఇంద్రశేఖర్, కోల శివకుమార్, చెడిపల్లి ఆదిత్య, కూరెళ్ల రమేష్, రవికుమార్, శ్రీను, బాలకిషన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాసుకుంటలో డ్రైవర్ అదృశ్యం

భువనగిరి క్రైం : తాత్కాలిక డ్రైవర్ అదృశ్యమయ్యాడు. భువనగిరి మండలం మాసుకుంట గ్రామానికి చెందిన దుబ్బాసి విజయ్(32) హైదరాబాద్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. డ్రైవింగ్ నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్తున్నానని విజయ్ ఇటీవల భార్యకు చెప్పి బయటికి వెళ్లాడు. ఫోన్‌కూడా స్విచ్ ఆఫ్ వస్తోంది. బంధువుల ఇళ్లలో ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. దీంతో అతడి తమ్ముడు అజయ్ పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

అర్హులైన ప్రతిఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలి

ఆత్మకూరు(ఎం) : అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎంపీడీఓ ఎండీ నిరంజన్‌వలీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు కొరటికల్, పోతిరెడ్డిపల్లిలో ఉపాధిహామీ కూలీలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఓటు వినియోగంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే సీ-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ బి.రమేష్, సీసీ శ్రీనువాస్ పాల్గొన్నారు.

తల్లిని దూషించాడని దాడి

సంస్థాన్ నారాయణపురం: తన తల్లిని దూషించిన వ్యక్తిపై కుమారుడు దాడి చేశాడు. ఈ ఘటన సంస్థాన్ నారాయణపురం మండలం పల్లగట్టుతండాలో మంగళవారం చోటు చేసుకుంది. పల్లగట్టుతండాకు చెందిన బానోతు ధర్మా తన గొర్రెలను వాచ్యాతండాకు చెందిన వాంకుడోతు ద్వాలి పొలంలో మేపుతుండగా ఇద్దరి మధ్యలో వాగ్వాదం చోటు చేసుకుంది. సాయంత్రం ఇంటికి వచ్చిన ద్వాలి కుమారుడు రవికి ధర్మా తనను దూషించాడని తెలిపింది. దీంతో రవి ఆవేశంతో పల్లగట్టుతండాకు వెళ్లి గొడ్డలి కామతో ధర్మాపై దాడి చేశాడు. బాధితుడు ధర్మా ఫిర్యాదు మేరకు రవిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్ఐ జగన్ తెలిపారు.

సంక్షిప్త సమాచారం

నేడు మున్సిపల్ సమావేశం

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపల్ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు అధికారులు మంగళవారం తెలిపారు.

18న మండల సర్వసభ్య సమావేశం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఈనెల 18న మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ భాస్కర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులంతా సకాలంలో హాజరు కావాలని అన్నారు.

లింగరాజుపల్లిలో వైద్యశిబిరం

వలిగొండ : మండలంలోని లింగరాజుపల్లిలో మంగళవారం మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి ఉమాకృష్ణ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యులు గ్రామస్తులకు బీపీ, షుగర్, గుండె పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి రేణుక, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నర్సరీ, పల్లెప్రకృతివనం పనుల పరిశీలన

ఆలేరురూరల్ : మండలంలోని కందిగడ్డతండా గ్రామపంచాయతీలో జరుగుతున్న నర్సరీ, పల్లెప్రకృతి పనులను మంగళవారం ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్ మంగళవారం పరిశీలించారు. ఆయన వెంట ఎంపీఓ ఎండీ సలీం, కార్యదర్శి, గ్రామసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

భువనగిరిటౌన్ : అంగన్‌వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ఏర్పాటు నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలి అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిచారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బూరుగు స్వప్న, సిలువేరు రమాకుమారి, పద్మ, రమా, ఉమా, శోభ, సునీత, సరిత, సత్యలక్ష్మి, వసంత, ప్రమీల, సహెదా, శోభ, కళ్యాణి, సత్యలక్ష్మి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

ఆదాయ వ్యయాల వివరాలు తెలపాలి

రామన్నపేట : రామన్నపేట వ్యవసాయ సహకార పరపతి సంఘంలోని ఆదాయ వ్యయాల వివరాలు తెలపాలని సీపీఎం నాయకులు మంగళవారం సీఈఓ జంగారెడ్డికి సమాచార హక్కు చట్టం దరఖాస్తు అందజేశారు. వారిలో పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, గాదె నరేందర్, కల్లూరి నాగేష్, విజయభాస్కర్, నర్సింహ ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : పట్టణానికి చెందిన రేషన్‌డీలర్ ఐఎంజీ అధ్యక్షుడు పోచం పుల్లయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో మంగళవారం జిల్లా రేషన్‌డీలర్ల సంఘం ఆధ్వర్యంలో అతడి కుటుంబానికి రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్, జిల్లా గౌరవ అధ్యక్షుడు మన్నెం యాదగిరి, జిల్లా కోశాధికారి దర్శన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సుర్వి వెంకటేష్, ఆయా మండలాల అధ్యక్షులు గంగదేవి మహేష్, యుగేందర్, రమేష్, సునీత, శ్రీనివాస్, బుంగపట్ల రాజ్యలక్ష్మి, ఆంజనేయులు, సుధాకర్‌రెడ్డి, మనోహర్, గంగేశ్వర్ ఉన్నారు.

మోడల్‌స్కూల్‌లో టాలెంట్ టెస్ట్

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడియా రాజు, అఖిల్, జగన్, గణేష్, తరుణ్, భరత్, మనీక్ష, రాజేశ్వరి పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి : పట్టణంలో శ్రీలక్ష్మీనర్సింహస్వామి గీత పారిశ్రామిక సహకార సంఘం సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సూదగాని అంజనేయులు, ఉపాధ్యక్షుడిగా జడల జనార్దన్‌గౌడ్, కార్యదర్శిగా వాసగోని మణికుమార్, డైరెక్టర్లుగా రామగోని అమరేందర్, ఊట్కూరి శశికాంత్, సూదగాని నరేష్, దుర్గపతి శ్రీనివాస్, జోంకెన వెంకటేశం, మాటూరి భిక్షపతిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు కె.దశరథ, ఎస్.రామచంద్రయ్య, సంఘం మేనేజింగ్ డైరెక్టర్ జడల మల్లికార్జున్‌గౌడ్, బింగి రాము, దూసరి చంద్రశేఖర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సర్వే

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే మంగళవారం కొనసాగింది. సర్వేలో భాగంగా కుటుంబ సభ్యుల ఆధార్‌కార్డు వివరాలను సేకరించారు.

నిరుపయోగంగా గోదాము

- ప్రభుత్వ కార్యాలయాలకు వినియోగించాలని కోరుతున్న స్థానికులు



వృథాగా ఉన్న గోదాము

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో నిర్మించిన ఎస్సీ కార్పొరేషన్ గోదాము నిరుపయోగంగా మారింది. అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో సమగ్ర సేవా సహకార గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో 1988లో సుమారు రూ.5లక్షలతో గోదామును నిర్మించారు. దీనిని అప్పటి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ప్రారంభించారు.

లక్షలు వెచ్చించి నిర్మించినప్పటికీ..

టీడీపీ ప్రభుత్వం హయాంలో మండలాల వ్యవస్థ ఏర్పాటు చేయడంతో ఆ గోదామును తాత్కాలికంగా తహసీల్దార్ కార్యాలయానికి వినియోగించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి నూతన భవనం నిర్మించడంతో గోదాము అప్పటి నుంచి నిరుపయోగంగానే ఉంటుంది. లక్షలు వెచ్చించి నిర్మించినప్పటికీ సుమారు 10 సంవత్సరాల నుంచి వృథాగా మారింది. గోదాము చుట్టూ ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్, స్త్రీశక్తి భవనం, మండల పరిషత్ కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తదితర కార్యాలయాలు ఉన్నాయి. ప్రస్తుతం గోదామును ఏదైనా ప్రభుత్వ కార్యాలయానికి వినియోగించాలని పలువురు కోరుతున్నారు.

ప్రజల అవసరాలకు వినియోగించాలి



మండల కేంద్రంలో ఏళ్ల తరబడి గోదాము భవనం నిరుపయోగంగా ఉంటుంది. దీనిని ఏదైనా ప్రభుత్వ కార్యాలయాల కోసం ఉపయోగించాలి. ప్రజలకు వసతి సౌకర్యంగా ఉంటుంది.

– జన్నాయికోడె నగేష్, మాజీ సర్పంచ్, ఆత్మకూరు(ఎం)